# సరళ — సుశీల

వి. యల్. రాధ

"హల్లో, పాణీ! కాలిక్యులస్ బుక్ ఇస్తారా" అంటూ సరళ చక్రపాణిని అడిగింది కాలేజీ ఆవరణలో.

"ఓ తీసుకోండి. కాని రెండు రోజుల్లో తిరిగివ్వాలిసుమా" ఇచ్చాడు పాణి.

సరళ వెళ్ళిపోయింది ఇంటికి...తీరిగ్గా తొమ్మిది గంటలకు కూర్చుని నోట్సు వ్రాసుకుంటోంది. ఎందుకో అప్రయత్నంగా ఒకసారి నోట్సు తిరగేసింది. 'టక్' మని ఒక కవరు క్రింద పడింది. ఛీ! ఈ మగవాళ్ళెప్పుడూ ఇంతే. ఆడవాళ్ళంటే ఎంత చులకనో! నోట్సు కావాలంటే అందులో 'లవ్ లెటర్' పెట్టిచ్చాడు' అని చీదరించుకుంది. ఇదివరకు చక్రపాణిమీదున్న గౌరవమంతా కర్పూరంలా హరించుకుపోయింది. సందిగ్ధావస్థలో పడింది. ఈ లెటర్ చూడనా వద్దా? పైన అడ్రస్ లేదే. నోట్సు నాకే ఇస్తున్నాడు గనుక నా అడ్రసింక వ్రాయటం ఎందుకనుకున్నాడేమో. అయినా ఈ లెటర్ నాదేనని ఎందుకనుకోవాలి. పాణికి ఎవరైనా వ్రాసిందేమో. అయితే అడ్రసు ఎందుకు వ్రాయలేదు...చదివితే సభ్యతగా ఉండదేమో...అయినా ఇప్పుడెవరు చూడటం లేదుగా. సరళ చదవటానికే నిశ్చయించుకుంది.

"డియర్ సుశీలా,

మీరు వ్రాసిన ఉత్తరం అందినది. కాని మీరు వ్రాసినట్లు శనివారం పిక్చరుకు రాలేను. క్షమించండి. సోమవారం అయితే కాస్త వీలుగా ఉంటుంది. కావున సోమవారం పిక్చరుకు వస్తారని ఆశించుతున్నాను. మినర్వా దగ్గర కలయిక.

మీ పాణి"

సరళ ఒక్కసారి నిశ్చేష్టురాలయింది. ఏమిటి ఈ ఉత్తరం! సుశీలకీ వ్యవహారము చాలవరకు వచ్చినట్లు కనబడుతుందే. సుశీల! తన క్లాస్మేట్! ఈ మాట తనతో మాటైనా అనలేదే. మగవాళ్ళంటేనే అసహ్యించుకొని అవతలకు పోయే సుశీల చక్రపాణితో ప్రేమ కలాపాలా. ఎంత నటన! చక్రపాణిని గ్రద్ద తన్నుకుపోయినట్లు తన్నుకుపోతా ననుకుందేమో...అసలు ఈ ఉత్తరం ఈ పుస్తకములోకి ఎట్లా వచ్చింది? పాపం చక్రపాణి పోస్టుచేశా ననుకున్నాడు గాబోలు. అనుకోకుండా ఈ ఉత్తరం తనచేతిలో పడింది. సోమవారం అంటే ఎల్లుండేగా...చక్రపాణి సుశీల పిక్చరుకు వస్తుందని వెళ్తాడు గాబోలు. ఉత్తరం పోస్టు చెయ్యలేదని జ్ఞాపకంఉంటేగా. సుశీల చక్రపాణి దగ్గరనుండి ఉత్తరం రాలేదని తహతహలాడుతున్నది గాబోలు. ఈ సంగతి సుశీలకు తెలీదుగా. నేను పిక్చరుకువెళితే సోమవారం? ఛీ! చక్రపాణితో నేనెందుకు? ఏం ఎందుకు వెళ్ళగూడదు? సుశీలకున్నంత ధైర్యము తనకు లేదూ! సుశీల చక్రపాణిని ప్రేమిస్తున్నప్పుడు తానెందుకు ప్రేమించగూడదు? చక్రపాణి అందగాడు కాడా?" సుశీలకు అన్యాయం చేసినదవుతుందేమో... ఈ రోజుల్లో న్యాయాన్యాయాలతో పనేమిటి? ఎవరికివారు సుఖంగా ఉండటమే కావలసింది. ఇంతకీ చక్రపాణి తన్ను నిరాకరిస్తే? ఎందుకు నిరాకరిస్తాడు? సుశీలకంటె ఎందులో తక్కువ? ఆస్తిలోనా? చదువులోనా? అందంలోనా? సుశీల ఎంతనాటకమాడ తున్నది?

అంతే. సరళ సోమవారం చక్రపాణివచ్చే వేళకు సినిమాకు వెళ్ళాలనుకుంది...

సరళా, సుశీలా, పాణి ఒక్కక్లాసు. ఆ క్లాసులోనే గాదు. కాలేజి అంతటికీ అందమైనవారెవరూ అంటే ప్రతివాళ్లు సరళా... సుశీల అని అంటారు.

సుశీల కలవారిఅమ్మాయి. చూట్టానికి చాల అందంగా ఉంటుంది. అసలు సుశీల హిందీ సినిమాఫీల్డులో ఉండాల్సిన అమ్మాయి అని చాలమంది అంటూంటేవారు. బంగారుతో సరితూగే శరీర ఛాయ, శిరీష కుసుమం లాంటి సుకుమార శరీరం. అటు కోలా, గుండ్రము గాని మొహానికి అతి నేర్పుగా అమర్చబడిన సన్నజాజిపూవేమో అన్నట్లుండే నాసిక, విశాల నేత్రద్వయం, రెండుజెడలు ఆమెకో ప్రత్యేక శోభ నిచ్చేవి. ఉల్లిపొర కంటె పల్చగా, సొగసుగా భుజాలపై కప్పుకొన్న షిఫాన్ఓణి, మోచేతుల వరకున్న పొట్టిచేతుల జాకెట్టు, వేలసంటి పెట్టుకుని జీరాడుతుండే జార్జెట్ సిల్కు పరికిణీతో ముస్తాబై కాలేజీకి వస్తుంటే, 'మందగమన మరాళి' 'నాట్యమయూరి' అన్న పదాలు కవులూరికే వాడలేదనిపిస్తుంది.

> భార్య: ఏమండీ! లేవండీ! ఎవర్నయినా మగవాళ్ళని పిలుచుకురండీ!
>
> భర్త: అదేమిటే మనబ్బాయి వున్నాడుగా.
>
> జి. యల్. యన్. శాస్త్రి, బందరు.

సరళకూడా సుశీలకేమీ తీసిపోదు. తండ్రి కుబేరుడు కాకపోయినా బీదవాడు మాత్రం గాదు. సరళముగ్ధ, అందాల బంగరుబొమ్మ. ఎప్పుడూ క్రేపుసిల్కు చీరలూ, మఖమల్ జాకెట్లతో, ఒకే ముస్తాబులో ఉంటుంది. తనకొనుక ఎంతమందిమగపిల్లలుగోలచేస్తున్నా లెక్కచెయ్యదు. తన పరిచయభాగ్యానికి ఎంతమందో అల్లాడుతున్నారని ఆమెకు తెలుసు, కాని వారి నావిధంగా క్షోభపెట్టటం ఆమెకో సరదా.

సోమవారం సాయంత్రం అనుకున్న ప్రకారం సరళ సినిమాకు బయలుదేరింది. సరళ సరదాగా వెళ్తున్నదన్నమాటేగాని గుండెలో ఏదో గుబులుగా ఉంది.

సరళ హాలుదగ్గరకు వెళ్ళేసరికి చక్రపాణి ఎదురుగా కనబడ్డాడు.

"హల్లో పాణీ" అంటూ విష్ చేసింది సరళ.

"ఓ సరళా నువ్వా?" అని ఊరుకున్నాడు పాణి. ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్లుంది.

"ఎవరికోసమైనా చూస్తున్నారా?" అంది సరళ.

"అబ్బే లేదండి" మాటతప్పబడ్డాడు పాణి.

చక్రపాణి తడబాటుచూసి సరళ నవ్వుకుంది. "పాపం పిచ్చివాడు...సుశీలకోసం చూస్తున్నాడు, ఇంకా వస్తుందనే ఆశ." అనుకుంది.

"ఏమండీ మీరుకూడా పిక్చరుకే వస్తున్నారా?"

"ఏమిటీ పిక్చరుకా...లేదండి... కాదండి...పిక్చరుకే" తనేది మాట్లాడుతున్నాడో తెలీక, ఇదెక్కడి శనిగ్రహంరా అని సమాధానమిచ్చినట్లుంది.

సరళకు పరిస్థితి తెలుసు కనుక నవ్వి ఊరుకుంది.

ఆరున్నర అయింది. పిక్చరు మొదలుపెట్టే వేళ అయింది. పాణి ఎవరికోసమో చూసి చూసి నిరాశ చెందినట్లున్నాడు. విసుగుదల అతని ముఖంలో స్పష్టంగా కన్పిస్తూంది.

"పాణిగారూ పిక్చరుకు టైము అయింది పదండి". రావాలనుకున్న వారురారనుకున్నాడేమో "పదండి" అన్నాడు.

సరళే టిక్కెట్లు తీసుకుంది, హాలులోకి

వెళ్ళి కూర్చున్నారిద్దరూ. కాని పాణి పరధ్యాన్నంగా ఉండటము సరళ కనిపెట్టింది.

"ఏమండి మనస్సు బాగా లేదా"

"అబ్బే లేదండి. మనస్సుకేం"

సుశీల ప్రసక్తి తెద్దామనుకుంది సరళ కాని ఏది ఎటు తిరుగుతుందోనని మానివేసింది.

పిక్చరు అయిపోయిన తరవాత పాణి,

"ఏమండి సరళగారూ, రిక్షాలో వెళతారా" అని అడిగాడు.

"మీరు?"

"నేను రిక్షాలో వెళతాలెండి"

"అయితే రెండు రిక్షాలెందుకండి డబ్బు దండగ. మీకభ్యంతరము లేకపోతే...ఒక రిక్షాలో"

"ఒక రిక్షాలోనా?"

"ఏం మీ కభ్యంతరమా".

"ఆ లేదులెండి" అన్నాడు పాణి. అడిగిన సరళకే లేనిది తనకేం?

సరళ పాణిలు రిక్షాలో ఎక్కారు. పాణి ఒకమూల కూర్చున్నాడు. సరళ దర్జాగా కాలుమీద కాలు వేసుకు కూర్చుంది. రిక్షా వెళ్ళిపోతోంది. సరళకు పరిస్థితి అయోమయంగా ఉంది. ఇప్పుడు తానెక్కడున్నదీ తెలియటం లేదు ఉన్నట్టుండి "నా మాటకు సమాధానం చెబుతారా?"

'ఏమిటామాట? అన్నాడు పాణి.

"మీ హృదయంలో నాకు స్థానంలేదా" అంది సరళ.

"సరళా! నా హృదయం ఎప్పుడూ నిన్ను ఆహ్వానిస్తూనే ఉంటుంది" అన్నాడు పాణి.

సరళ తానే లోకాన్ని జయించానను కుంది.

* * *

"ఏం! సుశీలా? ఎక్కడినుండి ఆ ఉత్తరం? మీవారి దగ్గరనుండేనా?" ఒక నాడు కాలేజీలో ఉత్తరము చదువుతున్న సుశీలను సరళ అడిగింది.

"మావారా?...ఎవరువారు?" అమాయకంగా అడిగింది సుశీల.

"అబ్బో...నీవింత నాటకం ఆడుతున్నా నాకు తెలీదనుకున్నావా?"

"ఏమిటి సరళా? నేనేమిటి, నాటకం ఏమిటి?"

"అబ్బే ఏమీ లేదు. పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ ఎవరూ చూడలేదను కుంటుంది."

"సరళా ఈ రోజు నీ ధోరణి వింతగా ఉంది, చెప్పేది సరిగ్గా చెప్పు."

"నాకు మాటమాత్రం చెబితే నీదేం పోయిందే? నేనేమన్నా నీలో భాగం పంచుకుంటా ననుకున్నావా? ఎలాగయినా మన ఆడజాతి లక్షణం పోనిచ్చావుగాదు."

"సరళా! నీకు గాని పిచ్చెక్క లేదుగదా? నీ ధోరణి చూస్తుంటే నాకు భయంగా ఉంది."

"నాకేం నేను బాగానే ఉన్నాను. పాణి వ్రాసిన ఉత్తరాలు చదువుతోంటే నీకే పిచ్చెక్కుతోంది."

"పాణి వ్రాసిన ఉత్తరాలా? నాకెందుకు వ్రాస్తాడు?"

"నీకు గాక నాకు వ్రాస్తాడా మరి?"

"సందేహం లేదు. నీకు నిజంగా పిచ్చెక్కింది."

"మీ విషయమంతా నే తెలుసుకున్నా నని నీకు పిచ్చెక్కింది. ఎంత వంగనాచివే! ఇంకా దాచి లాభములేదు. నాకంతా తెలిసింది. నువ్వు పాణితో జరుపుతున్న ప్రేమ వ్యవహారము..."

"ఏం. సరళా! నువ్వేం మాట్లాడుతున్నావో, తెలిసే మాట్లాడుతున్నావా... నేను పాణితో...ప్రేమ వ్యవహారమా? ఛీ! ఛీ! నీ నోరెట్లా వచ్చిందే అనటానికి."

"నాకంతా తెలిసింది. ఏదో స్నేహితురాలవని సలహా ఇస్తున్నాను. ముందుగానే మేలుకుంటే మంచిది" అంటూ సరళ వెళ్ళిపోయింది.



మహాంతి చలన చిత్రము




దగ్గు
నివారించ
బడును

అతని గొంతు నొప్పిగా
వుంది గుండెల్లో బాధగా
వుందను అతనేమిచెయ్యాలి?
గొంతు మరియు గుండె
బిళ్లలైన పెప్స్ పిపాకోసం
అతను మందుల వ్యాపారి
వద్దకు వెళ్లాను. అతను
ఈ రుచియైన పెప్స్ బిళ్లలను
చప్పరించ నారంభించాడు.
నివారణ అద్భుతం.
అందరి శమనకర ఆవిరులు
క్రిములను చంపి త్వరలో
నొప్పిని పోగొట్టెను.
గొంతు మరియు గుండె
బిళ్లలైన పెప్స్ అతని
గొంతు నొప్పిని అతి
శీఘ్రంగా నివారించినవి.

# పెప్స్

(గొంతు మరియు గుండె బిళ్లలు, దగ్గులు, రొమ్ము పడిశె
ము, గొంతు నొప్పులు, జలుబులకు.)

FPY-53 A TEL

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు-8.

# సరళ-సుశీల

సుశీల ఇంటికి వెళ్ళిపోయింది. మనసంతా ఏదోలా ఉంది. వినుగుదల స్పష్టంగా కనిపిస్తూంది. ఒకవైపు కోపము, సంతోషము ఆశ్చర్యము ముఖంలో ప్రతిబింబిస్తున్నవి. ఇవాళ తాను ఎటువంటిమాట వినాల్సి వచ్చింది. తాను పాణిని ప్రేమించిందా? అతనికేసి ఒక్కసారయినా చూడలేదే. అసలతను ఎట్లా వుంటాడు? అతన్ని గురించి వెయిటింగ్ రూమ్‌లో అమ్మాయిలందరూ అనుకొన్న మాటలు తప్ప తనకేమీ తెలీదే. అతన్ని నేను ప్రేమిస్తున్నానా? ముఖాముఖము తెలియని వాణ్ని ప్రేమించట మేమిటి? ఈ పుకారెందుకు పుట్టింది? సరళ కల్పించింది కాదుగద...అయితే ఆమె కేమి వస్తుంది? చక్రపాణిని ఒకసారి చూడాలనుకుంది సుశీల.

మరునాడు సుశీల చక్రపాణిని పరిశీలించి చూసింది. బాగానే ఉన్నాడనుకుంది. ఏదో అవ్యక్త విశిష్టత అతనిలో కలదని సుశీల తలచింది.

ఇన్ని రోజులనుండి అతన్ని సరిగా చూసలేదు. ఎంత అందగాడు! అందుకనే అమ్మాయిలందరూ పడిచస్తారు అతనంటే. ఇంతకాలము నేనెంత ఉపేక్ష చేశాను, అనుకుంది.

"అయితే పాణిని ప్రేమిస్తున్నావా?" అడిగింది సుశీల అంతరాత్మ.

"ఏం? ఎందుకు ప్రేమించకూడదు? అతను మనిషి కాడా?" అంది సుశీల హృదయం.

"అయితే నే చెప్పేదేమీ లేదు. కాని కొంత జాగ్రత్త" అంది అంతరాత్మ.

* * *

ఒకనాడు పాణి హఠాత్తుగా పార్కులో కలిశాడు సుశీలకు. ఎన్నడూ "విష్" చేయని సుశీల విష్ చేసేసరికి ఆశ్చర్యపోయాడు.

సుశీల తన హృదయాన్ని ఎలా విప్పిచెప్పాలో తెలియక తికమకపడుతూంది. పాణిమాత్రం ఆమెకు ఎదంగా కూర్చున్నాడు. అతని ప్రవర్తనకు సుశీల మనస్సులో నవ్వుకుంది. పదునిమిషాల తర్వాత "పాణీ! ప్రేమకూర్పి మీ ఉద్దేశ్యం ఏమిటి?" అంది సుశీల.

"ఏమని చెప్పమంటావు? ప్రేమ గుడ్డిది. దరిద్రసముద్రంలో ఈదులాడుతున్న వ్యక్తులను ప్రేమతో బంధించడం బుద్ధిశూన్యతను తెలియపరుస్తుంది" అన్నాడు.

'దరిద్రసముద్రంలో ఉన్నవాళ్లు ధనికుల కంటే ముందుచూపు కలవారు గదా?" అందామె ఎదురుగున్న అతని ఉంగరాలజుట్టు చూస్తూ.

"ఎలా చెప్పగలవు?"

"అనుభవాన్ని బట్టి"

"అనుభవాన్ని చెబితేగాని నమ్మటానికి వీలుండదేమో."

ఆ ప్రశ్నతో మరింక తర్కించలేక పోయింది సుశీల. తలవంచుకుంది సిగ్గుగా.

"ఏం! సుశీలా, జవాబు చెప్పటం రాదా."

"మీతో మాట్లాడలేనండి" అందామె తలవంచుకునే.

"సుశీలా! వెళ్దామా ఇక..."

"నేను మీతో కలిసివచ్చానా? మీతో రావటానికి?"

"సరే నువ్వుండు. నే వెళ్తున్నాను" అని పాణి లేవబోయాడు.

"పాణీ! కూర్చోండి. ఒకమాట చెప్పదలిచాను."

"అదేదో త్రోవలో చెప్పవచ్చు రండి."

"పా...ణీ...మీ..."

"ఎందుకు? జంకవలసిన అవసరంలేదే."

"మీ...పా...ద...సే...వ చెయ్యటానికి యీ దీనురాలు—"

"సుశీలా దీనురాలవు గావు. ధనవంతురాలవు."

"మీ...పాదసేవ చేయటానికి నే అర్హురాల్ని కానా?"

"సుశీలా! నీవన్నది నాకింకా బోధపడటం లేదు. పాదసేవేమిటే నీకేమి పిచ్చిపట్టిందా?"

"అది కాదు...పాణీ...ప్రే...మి...స్తు...న్నా...ను. వివాహం చేసుకుందామని"

"నీకు ఇష్టమా లేదా అని అడుగుతున్నావా? హు. సుశీలా పెద్దవాళ్ల పరువు ప్రతిష్ఠలను గుర్తుపెట్టుకుని అడుగుతున్నావా? నాలో ఏమిచూసి..."

"అన్నీ ఆలోచించాను. గుణగణాల్ని చూసి..."

"అమాటే నాకు కావలసింది... నాలో ఏ గుణాల్ని చూసి కోరేవ్"

"చదువు."

"హు! చదువు. చదువుకున్న వారందరూ మంచివారేనా?"

'అందం...'

"హు! అందం..."

"వీటన్నిటినీ మించింది మీ హృదయం"

"నా హృదయం అని తెలుసుకోవటం సులభం కాదేమో!"

"మాటలనుబట్టి..."

"బయటికి చక్కగా మాట్లాడి హృదయాంతరంలో మాలిన్యముంచుకొనే వేష పూనిన కత్తుల సంగతి నీకు తెలిసుంటుందే!"

"చేతలనుబట్టి—"

"ఇంతవరకు పెద్దపనులు చేసినపుణ్యాన నేను పోలేదు"

"పోనీ పాణీ! వాదం ఎంతవరకైనా వస్తుంది - ప్రేమించటానికి అనర్హురాలనా"

"ఆమాట నేననటంలేదు సుశీలా! అది నీ ఇష్టాఇష్టాలమీద ఆధారపడుంటుంది. కాని నేచెప్పేది ప్రేమించేముందు ఆలోచించమని"

"అయితే పాణీ! నన్ను...ప్రేమిస్తున్నారా" అందామె.

"అయితే సుశీలా! ఆమాట ఆఖరికి నా నోటితో అనమంటావా" ఆ మాటతో సుశీల బుగ్గలు ఎరుపెక్కాయి.

* * *

"హల్లో పాణీ! ఇన్ని రోజులనుండి సరస్వతీ లోలుడవనుకున్నాముగాని సరళా సుశీలాలోలుడవనుకోలేదోయ్. అయినా ఈమున్య కాలేజీ ఆడపిల్లలందరు నీమీద దండెత్తారేమోయ్" అంటూ స్నేహితులు అడిగారు.

సమాధానంగా పాణి చిరునవ్వు నవ్వి ఊరుకొన్నాడు. "ఏదేనో అమ్మాయిలందరకూ మంత్రం వేశాడురోయ్. లేకపోతే మగవాళ్ళ వంకైనా చూడని సుశీల కూడా. అంతే అద్భుత మంత్రశక్తే. సందేహం లేదు" అన్నాడు ఇంకో మిత్రుడు. ఇట్లా పలువురు పలువిధాలుగా పాణిని బ్రతకనీయలేదు. చెబితేనే గాని వదలమన్నారు.

"ఇదేం లేదోయ్. చాల సింపుల్ ... నేనిట్లా జరుగుతుందని ఎప్పుడూ అనుకోలేదు. సరళ నోట్సు అడిగింది. అందులో సుశీల ఉత్తరానికి జవాబు వ్రాసినట్లుగానే నే వ్రాసిపెట్టాను. అది సరళ చూసింది. స్త్రీ సహజమైన ఈర్ష్య జనించింది. సుశీల చెయ్యగలపని నే నెందుకు చెయ్యలేననుకుంది. ఆ తరువాత సరళ సుశీలతో చెప్పివుంటుంది నువ్వు ఫలానా ఫలానావారిని ప్రేమిస్తున్నావని; నీ రహస్యం తెలిసిపోయిందని. అసలు పుకారు పుట్టిందిగదా యని సుశీల కూడ రంగంలోకి దిగింది. వీ రిద్దరిమధ్య నే నలుగుతున్నాను, ఊపిరాడక."

"హోరి! నీ తప్పదియ్యాలి. ఎంతపని చేశావోయ్" అన్నాడు.

"ఏదో చేసిన పనేదో చేశావుకాని పెద్ద చిక్కు. ఇద్దర్నీ పెళ్ళిచేసుకోలేవుగా. ఎవర్నో ఒకర్ని చేసుకు బాగుపడు," అంటూ దీవించేరు మిత్రులు.

* * *

ఆ రోజు సరళ పుట్టినరోజు పండుగ. ప్రధాన అతిథి చక్రపాణి. సరళ సుశీలను కూడ ఆహ్వానించింది. కాలేజీలో అమ్మాయిలు చాలమంది వచ్చారు. కాని మగవారిలో మాత్రం ఒక్క చక్రపాణే వచ్చాడు. సుశీల కూడ వచ్చింది. సుశీల చక్రపాణిని చూచి ఆశ్చర్యపోయింది. 'విష్' చేసింది. ఆమెను చూచి మిగతా అమ్మాయిలందరు మూతి ముడుచుకున్నారు తమకా భాగ్యము లేనందుకు.

సుశీల పాణీలు చాలసరదాగా ఎంతో చనువుగా మాట్లాడుకొంటున్నారు. అది చూచి సరళ సహించలేకపోయింది. కాని ఇప్పుడేమి చేయగలదు. తరువాత పాణితో, సుశీలతో అంతచనువు పనికిరాదని చెబుదామనుకుంది. సుశీలకు తాను సరళ ఇంట్లో ఉన్నాననీ, తోటి విద్యార్థినులు ఉన్నారని ఆలోచనేలేదు. ఆమె ఎక్కడనుండి మాట్లాడుతున్నదో ఆమెకే తెలియడంలేదు.

అందరూ భోజనాలకు కూర్చున్నారు. సరళ పాణిప్రక్కన కూర్చుంది. పాణి వద్దంటున్నా కొసరికొసరి తినిపిస్తూంది సరళ. ఇది చూడలేకపోయింది సుశీల. సరళతో అంతచనువుగా ప్రవర్తించటానికి కారణం

(45-వ పేజీ చూడండి)



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదినీ, మీ సరియైన దర్శనుగురించినీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా ఖర్చుపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# సరళ సుశీల

(27-వ పేజీ తరువాయి)

ఏమిటి? తన్ను పెండ్లాడతానన్న పాణి యేకా ఈవిధంగా ప్రవర్తిస్తూంది?

పాణిని సరళ ప్రేమిస్తోందని సుశీలకు తెలుసు. పాణిని సుశీల ప్రేమిస్తున్నదని సరళకు తెలుసు. తాను వీరిద్దరినీ ప్రేమిస్తున్నానని పాణికి తెలుసు. సరళతో చనువుగా మాట్లాడితే సుశీలకు ఒంటిమీద తేళ్ళు, జెర్రులు ప్రాకినట్లుంది. సుశీలతో చనువుగా ఉంటే సరళకు కోపం.

* * *

"ఏం పాణిగారూ, అలా దిగాలుపడి ఉన్నారేం. కారణం తెలుసుకోవచ్చా. అంతరహస్యం అయితే అవసరంలేదు" అంటూ సుశీల పాణి రూమ్‌లోకి వచ్చింది.

"ఇదిగో సుశీలా! ఈ ఉత్తరం చదివితే అంతా నీకే బోధపడుతుంది" అంటూ ఒక ఉత్తరము సుశీలకు ఇచ్చాడు చక్రపాణి.

సుశీల బిగ్గరగానే చదివింది.

"ప్రియపుత్రుడు చక్రపాణికి,

నువ్వు పదిహేనురోజులు కాలేజీకి సెలవు పెట్టి రావలెను. నీకు ఇక్కడ మన వూరికి దగ్గరలోనే ఒక సంబంధం చూసినాము. లగ్నము కూడ ఖాయముచేసినాము. నువ్వు నా మాట కెదురాడవని తెలుసు. పిల్ల చాల బావుంటుంది. మిగతా వివరాలు ఇక్కడ మాట్లాడుకోవచ్చు. వెంటనే రావలెను..."

"సుశీలకు మాట పెగలలేదు. అలాగే బ్రూన్పడిపోయింది. చివరకు తేరుకుని "ఏం పాణీ ఏం చేయదలిచావు, నన్ను నట్టేట ముంచిపోతావా" అంది.

"అదే సుశీలా నేనూ ఆలోచిస్తున్నాను. ఏమీ బోధపడటంలేదు. ఏమిచెయ్యాలో అంతకన్నా తోచడంలేదు. అయినా నాకొక్కటే ఉపాయం తోస్తూంది సుశీలా."

"ఏమిటది"

"నీ కిష్టమేనా"

"అదేమిటో చెప్పండి"

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా సుశీలా"

"పరీక్షిస్తున్నారా"

"అయితే నే చెప్పినది చేస్తావా"

"తప్పకుండా"

"నీకు నాకు పెళ్ళికావాలంటే ఒక్కటే ఉపాయముంది సుశీలా. ప్రస్తుతం మనిద్దరం ఈ వూరినుండి పరారీ అవడమే"

"ఆ!"

"అంతకన్న వేరుపాయంలేదు సుశీలా"

"క్షమించండి...మీ మాట కాదన్నందుకు. అంత పని చెయ్యలేనండి. ఈ అప్రతిష్టమా తండ్రికి తెచ్చిపెట్టలేను"

"అంతే నంటావా సుశీలా"

"అబ్బ నాతల తిరిగిపోతుందండి...మీరు చెప్పేది నా కర్థం గావటం లేదు...నా తండ్రికి ద్రోహం చెయ్యలేనండి"

"ప్రేమంటే ఇదేనా సుశీలా"

"ప్రేమ లేచి పొమ్మని చెప్పదు గదండీ" ఇది మనకై మనము కోరుకోవటం లేదు గదా...పరిస్థితుల ప్రాబల్యం వల్లనేకదా."

'ఏమైనా...నేను...అంత సాహసం చెయ్యలేనండి...భలానావారి అమ్మాయి లేచిపోయిందంటే ఎంత నామర్దా! అయినా పెద్దలను కాదని మనం సుఖపడే దేముంది...వస్తా..." సుశీల వెళ్ళిపోయింది.

* * *

"ఏం సరళా ఉత్తరం చదివావుగా, నీ సలహా ఏమిటికి?"

"నాకంతా అయోమయంగా ఉందండి. ఏమి చెయ్యాలో తోచటంలేదు."

"నాకొక ఉపాయం తోస్తుంది సరళా!"

"ఏమిటండి అది. త్వరగా చెప్పండి"

"నన్ను నిజంగా ప్రేమిస్తున్నావా"

"హాస్యమాడుతున్నారా"

"మనిద్దరకు పెళ్ళికావాలంటే ఒక్కటే ఉపాయం సరళా! ప్రస్తుతం మనిద్దరం ఈ వూరునుండి పరారి అవటమే"

"ఆ! పరారీయా! ఇప్పుడుగూడ హాస్యమటండి"

"హాస్యంకాదు సరళా...నిజంగానే అడుగుతున్నాను"

"అయితే ఎక్కడికెళ్దామంటారు?"

"రావటం నీ కిష్టమేనా"

"మీ వెంట నరకానికి రమ్మన్నా వస్తాను' అంది సరళ నవ్వుతూ.

"మీ అమ్మ నాన్న లనువదలి?"

"స్త్రీకి భర్త తర్వాతనే అమ్మా నాన్నలు గదండి"

"మీ తల్లి దండ్రుల కొచ్చే పేరు...విచారించావా"

"ఒక మంచిపనికి...చెడ్డ పని చేసినా పరవాలేదు"

"ఏమిటా మంచిపని?

"స్త్రీకి కోరుకున్న భర్త దొరకడం"

"నావెంట వస్తే ఏ మొస్తుంది సరళా! బాధలు తప్ప..."

"నన్ను చేసుకోవటం ఇష్టం లేకపోతే చెప్పరాదూ. ఈ అడ్డదోవలెందుకు?"

"సరే. అయితే నిజంగా బయలుదేరు సరళా. రేపురాత్రి మెయిలుకు."

"డబ్బు..."

"అది నే చూసుకుంటాగా"

"ఏమిటో నాకంతా అయోమయంగా ఉంది. ప్రేమించిన భర్త లభించాడు అన్న సంతోషము తప్ప."

"ఇక అంతా సంతోషమే సరళా" అన్నాడు పాణి. ఈ ఉత్తరం అంతా అబద్ధం, నిన్నూ, సుశీలను పరీక్షించాను...అంతే... అందులో నువ్వే నెగ్గావు. ఈ నాటినుండి నువ్వు నా హృదయ రాణివి సరళా!" అన్నాడు. సరళ తాను భూలోకంలో ఉందో, స్వర్గలోకంలోఉందో తెలుసుకునే స్థితిలో లేదు. "పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమండీ" అంది కిలకిలానవ్వుతూ పాణి ఆమె ముంగురులను సర్దుతూ నవ్వునవ్వాడు. ★

# అన్వేషణ

(31-వ పేజీ తరువాయి)

లేదు. కండక్టరు ఆ పరిస్థితి గురించి, ఆ యువతి రతీణరువచ్చి, ఆసీటు కాళీచేసి ఆ యువతికి ఇవ్వమని మర్యాదగా సలహా ఇచ్చాడు. శివరాం మొండిగా లేవలేదు. బస్సులోని ప్రయాణికు లంతా శివరాంవైపు ఆశ్చర్యంగా చూశారు. కండక్టరు శివరాంను మళ్ళీ మర్యాదగా బ్రతిమాలేదు.

"సమాన హక్కులుకోరే నవనాగరిక స్త్రీలకు సానుభూతి చూపనక్కర్లేదు. బస్సుల్లో స్థలంలేనపుడు మగవాళ్ళు నుంచోరూ?... అల్లాగే ఆడవాళ్ళు నుంచోవచ్చు. సమాన హక్కులుపొందే నాగరిక స్త్రీలు సమాన బాధ్యతలు బాధలు కూడా భరించాలి!" శివరాం తీవ్రంగా అని చలనంలేకుండా తనసీటులో కూర్చున్నాడు.

అంతవరకు వింతగా చూస్తున్న బస్సులోని ప్రయాణికులు శివరాం మాటల్లోని సత్యాన్ని గురించి ఆ యువతివైపు హేళనగా చూసి, శివరాం ప్రవర్తనకు హర్షం చూపారు. లేచినిలుచున్న ప్రయాణికుడు తిరిగివచ్చి తనసీటులో కూర్చున్నాడు. మర్యాదగా సలహాలిచ్చిన కండక్టరు మారు మాటాడక టిక్కట్లు ఇంచడంలో నిమగ్నుడైపోయాడు. బస్సు వేగం నడకలో తూలుతూ బాధగా నిలుచోక తప్పలేదు ఆ నవనాగరిక యువతికి.

మరోదినం స్థానిక రైలుబండిలో కాచిగూడ వెడుతున్నాడు. శివరాం, అతను కూర్చున్న పెట్టెలో జనం నిండుగా కూర్చున్నారు. సీతాఫల్ మండిలో తెలంగాణా